వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 1 నవంబరు, 2023



## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి.

అశ్వాపురం, అక్టోబర్ 31: (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత్ తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలిత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ వీర వనిత పేదల పెన్నిధి ఆశాజ్యోతి ఇందిరాగాంధీ అని, దేశంలో రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్ట సత్యనారాయణ, కాక రాములు, జానపాటి నాగేశ్వరరావు, కొండబత్తుల ఉపేందర్, లోడిగ నర్సింహా రావు, కొమరం భాస్కర్, గుర్రం చెన్నయ్య, పద్దం నరసింహారావు, కంట్లమయ్య, మల్లెం కరుణ్, రామకృష్ణ, కన్నయ్య, పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

చేవెళ్ల..అక్టోబర్ (వాయిస్ టుడే) మద్యం సేవించి మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మండలం కొజ్జా గూడెం గ్రామానికి చెందిన నేతి మహేష్ తండ్రి,రామకృష్ణ గత కొన్ని రోజులుగా బాగా మద్యం సేవించడం వల్ల మనసిక పరిస్థితి చెడిపోయి తన భార్య పిల్లలను కూడా పట్టించుకోకుండా తిరిగేవాడు. సోమవారం రాత్రి సమయంలో ఫతేపూర్ గ్రామ పరిధిలోని మూసి వాగు బ్రిడ్జి కింద ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి డెడ్ బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు సంతానం కలరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డంపింగ్ యార్డ్‌లో పెన్షన్ దరఖాస్తులు



ముస్తాబాద్ అక్టోబర్ .31 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వం నిరుపేదలకు అందించే పెన్షన్ దరఖాస్తుల పట్ల కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఆవునూరు గ్రామంలో ఇటీవల నూతన పింఛన్ల కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులు ఆవునూరులోని డంపింగ్ యార్డ్ లో దర్శనమిచ్చాయి. ఇదే విషయంపై ఆవునూరు సెక్రెటరీ మల్లికార్జున్ ని చరవాణిలో సంప్రదించగా... ఈ విషయం తనకి తెలియదని తెలిపారు. అక్కడ ఎవరు పారవేశారో కూడా తనకి తెలియదని చెబుతున్నారు. పెన్షన్ దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 104 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అశ్వాపురం , అక్టోబర్ 31: (వాయిస్ టుడే). భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో మంగళవారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఐటియుసి 104 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ నుండి నేటి వరకు కార్మికులకు అనేక హక్కులు చట్టాలను సాధించిన ఘన చరిత్ర కలిగిన పోరాట సంఘం ఏఐటీయూసీ మాత్రమే నని ఆయన అన్నారు. నాటి త్యాగాధనుల పోరాట స్పూర్తితో సైద్ధాంతిక అవగాహనా తో నేటి తరం నూతన పోరాటాలు చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరేం శ్రీలత, నాయకులు హంసవేణి, శైలజ, కళావతి, సుశీల, రజిత, రమణ, పుల్లమ్మ ,రమణ, పద్మ, సుగుణ, నాగమణి, సాహితీ, దీప్తి, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

## కత్తి దాడికి గురైన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని దుబ్బాకలో హనుమాన్ దేవాలయంలో పూజలు

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 31, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో జామ మసీదు పలు చోట్ల కత్తిపోట్లతో గాయపడిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజ ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తి దాడి చేయడం ధ్యేయమైన చర్య అన్నారు చీమకు కూడా హాని తగలకుండా అహర్షలు నియోజకవర్గ%శీ% అభివృద్ధి కోసం పాటుపడిన ఎంపీపై ఇలాంటి దాడులు సోషనీయమన్నారు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శివుని అల్లా యేసు దీవెన లతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు ఆ దేవుళ్లను కోరుకున్నారు.



# ప్రచారాన్ని ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి

### హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, చైర్మన్ దేవేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు









మెదక్ అక్టోబర్ 31 వాయిస్ టుడే ప్రతినిధి :- అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునితాలక్ష్మారెడ్డి, చిలుముల మదన్ రెడ్డి,, ాసాయిపేట లోని శ్రీ శ్రీ శ్రీ విఠలేశ్వర స్వామిని దర్శించుకుని అలాగే శ్రీ శ్రీ శ్రీ సాయి బాబా మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు తీసుకుని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గడప గడపకి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను (మేనిఫెస్టోను) వివరించడం జరిగింది. నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట్ మండల కేంద్రంలో మాజి మంత్రి, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికి టికెట్టు దక్కడంతో ప్రచార పర్వమును కొనసాగించారు. అనంతరం రామంతపూర్లో ప్రచార రథం పైన వీధుల గుండా ప్రచారాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయం పట్ల ఎంతో శ్రద్ధాసక్తులతో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దాడని వ్యవసాయానికి ఉచిత కరెంటు రైతు బంధు రైతు బీమాతో పాటు సబ్సిడీ విత్తనాలు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వికలాంగుల వృద్ధాప్య ఒంటరి మహిళల పింఛన్లను ఇవ్వడం జరుగుతుందని ఆడపిల్ల పెళ్లికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లను ఇచ్చి పేదింటి ఆడపిల్లకు చేదోడువాదోడుగా నిలబడుతున్నాడని గర్భిణీ స్త్రీలకు వైద్య పరంగా అనేక సేవలు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అందిస్తున్నారని కెసిఆర్ కిట్టును ఇస్తూ పసిపిల్లల పోషణ విషయంలో ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారని మరియొక సారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారంలో నిలిపే ఆస్కారం ఉందని ఎక్కడ ఏ ప్రాంతంలో కరువు అనే మాట లేకుండా చేస్తారని ఇంటింటికీ నల్ల ఇచ్చిన అపార భగీరథుడుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగంలో కాలేశ్వరం మల్లన్న సాగర్ కొండ పోచమ్మ ప్రాజెక్టుల నిర్మించి వ్యవసాయ రైతన్నలకు నీళ్లు అందిస్తున్నారని దేశ చరిత్రలోనే తిరుగులేని ముఖ్యమంత్రిగా నిలిచాడని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ బోర్డు చైర్మన్ ఉమ్మన గారి దేవేందర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,

మాసాయిపేట్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, రామంతపూర్ సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి, ,జిల్లా జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్ ,యువ నాయకులు దొంతిరెడ్డి సంతోష్ రెడ్డి, శశిధర్ రెడ్డి, జెడ్పీటీసీ లు,ఎంపీపీ లు,ఎంపీటీసీ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు , మహిళలు బారి ఎత్తున్న పాల్గొని ప్రాచర యాత్రను విజయవంతం చేశారు.



## పోలీస్ మరియు కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన హుస్నాబాద్ సీఐ కిరణ్

హుస్నాబాద్31-అక్టోబర్-2023 (వాయిస్ టుడే ) నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈరోజు హుస్నాబాద్, అక్కన్నపేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో గాంధీనగర్, తోటపల్లి, చౌటపల్లి, మల్లంపల్లి, ??జిల్లెల్లగడ్డ,,, హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, కేంద్ర బలగాలు ఎస్ఎస్బి (సశాస్త్ర సీమ బాల్ ) అధికారులు సిబ్బంది మరియు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ కిరణ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు, మరియు ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని మరియు ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని చేసి సూచించారు. మద్యానికి మరియు డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా ,నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు.

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగినది, మరియు పోలింగ్ జరిగే రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నరు. మరియు గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని మీకు నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మరియు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు.



## దుబ్బాక పట్టణంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పెద్ది నవీన్‌పై బి ఆర్ ఎస్ నాయకులు దాడి

దుబ్బాక( వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 31, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణానికి చెందిన బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పెద్ది నవీన్ పై బి ఆర్ ఎస్ నాయకులు దాడి చేశారు నిన్న దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో మెదక్ పార్లమెంటు సభ్యుడు బి.ఆర్.ఎస్ నియోజిక వర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన విషయంలో దుబ్బాక పట్టణానికి చెందిన పెద్ది సుభాష్ అనే వ్యక్తి తన యొక్క ఫోన్లో దాడి జరిగిన దాడి పై అభ్యంతరమైన పోస్టులు స్టేటస్ పెట్టడం జరిగిందని ఈ విషయంపై దుబ్బాక బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఆగ్రహానికి గురై నవీన్ అనే వ్యక్తి ని దాడి చేసినట్లు తెలుస్తుంది ఇదే విషయమై బి ఆర్ ఎస్ బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు దుబ్బాక పోలీస్ స్టేషన్లో కేసు ఫిర్యాదు చేయగా ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మున్నూరు కృష్ణ తెలిపారు.

## మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యయత్నం కు నిరసనగా దుబ్బాక పట్టణం బంద్



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 31, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో బంద్ నిర్వహించారు నిన్న జరిగిన ఎంపీ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తి దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు రాత్రికి రాత్రే దుకాణాలకు బంద్ పోస్టల్ రూమ్ అతికించడంతో దుకాణ వార్తక వాణిజ్య సంస్థలు ఆర్టీసీ బస్సులు స్వచ్ఛందంగా బంద్ చేశారు పట్టణంలో తిరుగుతూ తెరచిన దుకాణాలను మోసివేయించారు పట్టణంలో పోలీసులు భారీగా మోహరించారు ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన అత్యాయత్నం బాధాకరమన్నారు ప్రజా సమస్యల్లో గెలిచి నిలవాలి కానీ దాడులకు హత్యలకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు కత్తి దాడి చేసిన వ్యక్తి గడ్డం రాజు అని వ్యక్తి రాత్రి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తో వాట్సప్ చేసినట్లు బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయన్నారు ఇందులో ఎమ్మెల్యే రఘునందన్ రావు హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు పోలీసులు వెంటనే నిందితుడని విచారించి ఎవరి హస్తముందో బహిరంగంగా తెలుపాలని కోరారు ఇలాంటి ఘటనలో పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ భాగంగా గూడెం గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం కారు గుర్తుకే ఓటేద్దాం



ముస్తాబాద్ అక్టోబర్ .31 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం ఈరోజు గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో, శ్రీ కృష్ణ యాదవ సంఘముకల్వకుంట్లతారకరామారావు మద్దత్తుగా భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది,అనంతరం బి ఆర్ఎస్. పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో గూడెం గ్రామ.బిఆర్ఎస్.పార్టీ ఇంచార్జ్ లు పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు మాజీ .ఏఎంసిచైర్మన్ బత్తుల అంజయ్య తో పాటు రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ఏఎంసి. చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ బిఆర్ఎస్. పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాజీ ఏఎంసి. చైర్మన్ అంజన్ రావు గ్రామశాఖ అధ్యక్షుడు కిషన్,ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్ ఎంపీటీసీ బొప్పా శ్రీధర్ మాజీ ఏఎంసి.డైరెక్టర్ కొలపార్యారాములుగౌడ్,ఈడుగురాళ్ల సంతోష్ గౌడ్,మహిళ నాయకురాలు కుర్రా సావిత్రి అవునూర్ నవీన్ ఏఎంసి.డైరెక్టర్, ప్యాక్స్ డైరెక్టర్,వార్డుమెంబర్లు,యాదవ నాయకులు మందాడి రమేష్, పెద్దమ్మల ఎల్లం,మందాడి ముత్యం, శ్రీనివాస్.శ్రీ కృష్ణ యాదవ సంఘ సభ్యులు మహిళలు గూడెం బిఆర్ఎస్ పార్టీ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్ రావు పై తీవ్ర స్థాయిలో మండిపడిన మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్



మెదక్ జిల్లా బ్యూరో అక్టోబర్ 31 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ మత్స్యశాఖ డైరెక్టర్ దేవేందర్ మీడియా సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పై త్రివ స్థాయిలో మండి పడ్డారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ ఎంపీ దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి సంఘటన సంబంధించిన వ్యక్తి రాజు రఘునందన్ రావు మిత్రుడు అని అంటున్నారు దాడి చేయించింది మీరేనా అని అన్నారు కొత్త ప్రభాకర్ రెడ్డి ఏ వ్యక్తికి హాని కలియకుండా ఈ దేశం రాష్ట్రంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా కొత్త ప్రభాకర్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని పై దాడి చేయడం అనేది దురదృష్టకరమని రాజకీయంగా ఎదుర్కోలేని సన్నాసులు ఇలాంటి నీచమైన రాజకీయాలు చేస్తున్నారని ప్రోత్సహిస్తున్నారని వచ్చే ఎలక్షన్లో దుబ్బాకలో రఘునందన్ రావు ఎట్లా గెలుస్తాడో చూస్తామని మేము కూడా ఓటు తోటే బుద్ధి చెప్పే విధంగా తీసుకుంటామని భౌతిక దాడులు చేసే సంస్కృతి మా పార్టీలో లేదని మేము ప్రజాస్వామ్య బద్దంగానే బుద్ధి చెప్తామని కొనియాడారు.